# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






## ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

– కలెక్టర్ వెంకట రమణారెడ్డి



తిరుపతిరూరల్, జనవరి 08 ప్రభాతవార్త:
ఎపిపిఎస్సి గ్రూప్-1 ప్రిలిమ్స్ ఏగ్జామ్ ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. తిరుపతి కేంద్రంగా 14 పరీక్షా కేంద్రాలలో రెండు సెషన్స్‌లో జరిగిన పరీక్షలకు 7915 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, ఉదయం సెషన్‌లో 5522మంది, మధ్యాహ్నం సెషన్‌లో 5510 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్ష నిర్వాహణలో తమవంతు బాధ్యతగా పరీక్షల కో-ఆర్డినేటర్‌గా డిఆర్వో శ్రీనివాసరావు, కస్టోడియన్‌గా ఆర్డీఓ కనక నరసారెడ్డి, లైజన్ అధికారులుగా విధులు నిర్వర్తించారని తెలిపారు. ఏపిపిఎస్సి పరీక్షలను సజావుగా నిర్వహించిన అధికారులను కలెక్టర్ అభినందించారు.

## టిప్పర్ ఢీకొని తల్లి, బిడ్డ దుర్మరణం

తిరుపతి క్రైం, జనవరి 8, ప్రభాతవార్త
టిప్పర్ చక్రం కింద పడి తల్లి, బిడ్డ మృతి చెందిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. ఎంఆర్‌పల్లి సిఐ సురేంద్ర రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రుద్రయ్య భార్య మీన, ముగ్గురు పిల్లలతో తుమ్మలగుంటలో నివాసం ఉంటున్నాడు. ఓ గ్యాస్ ఏజెన్సీలో పని చేస్తున్నాడు. ఆదివారం కుమారుడు చందుకి ఆరోగ్యం బాగా లేకపోవడంతో భార్యతో కలసి ద్విచక్ర వాహనంలో హాస్పిటల్‌కి బయటుదేరాడు. తుమ్మలగుంట క్రాస్ వద్ద టిప్పర్ లారీ ద్విచక్రవ వాహనం వెనుక డికొట్టింది. రుద్రయ్య ఓ వైపుకి పడిపోయాడు. భార్య మీన (27), కుమారుడు చందు (2) టిప్పర్ చక్రం కింద పడి దుర్మరణం చెందారు. సంఘటనా స్థలానికి సిఐ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎస్ఐ పూర్వ నాయక్ చేరుకుని పరిశీలించారు. మృతదేహాలని రుయా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దోస్త్ మేరా దోస్త్ !

## జనసేన ,టిడిపి మధ్య సయోధ్యపై నేతల్లో జోష్



ప్రభాతవార్త–తిరుపతి:
"ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెనేసిందనే"చందంగా రాజకీయపార్టీల అధినేతల మధ్య ఒప్పందాలు ఆయా పార్టీల క్రిందిస్థాయి నేతల్లో కలవరం పుట్టిస్తున్నా....కార్యకర్తల్లో మాత్రం జోష్ నింపేలా వ్యూహాలు మారుతున్నాయి. తాజాగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీతో జనసేన పార్టీ దోస్త్ మేరా దోస్త్‌లా కలసి ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యేలా సంకేతాలు వెలువడుతున్న సమయంలో తిరుపతి,చిత్తూరుజిల్లాల్లోని ఆయా పార్టీల నాయకుల్లో ఆలోచన చేసేదిశగా వెళుతోంది. మొన్నటివరకు తెలుగుదేశం పార్టీ ఒకటే ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ,పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చింది. ఇదే రీతిలో ఉనికి చాటుకోవడానికి జనసేన పార్టీ నాయకులు కూడా అడపాదడపా ఏదో ఒక కార్యక్రమం చేపడుతూ ప్రజల మధ్యకు వస్తున్నారు.ఇంకా ఎన్నికలకు ఏడాదికాలం ఉండగానే గత వారం మూడురోజులు సొంత జిల్లాలో సొంత నియోజకవర్గంలో పర్యటనకు వచ్చిన తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకి ప్రజలను కలుసుకుని బహిరంగ సభలు నిర్వహించే విషయంలో అధికార పార్టీ నుంచి,ప్రభుత్వ వర్గాలనుంచి అడుగడుగునా అడ్డంకులు ఎదురయ్యాయనేది టిడిపి నేతల్లో అంతర్మథనం వ్యక్తమవుతోంది. ఇదే విషయంపై కుప్పం నియోజకవర్గంలో ప్రజలు చంద్రబాబుకు నీరాజనం పట్టి మద్దతుగా వచ్చారనే ఆత్మవిశ్వాసం టిడిపి నేతల్లో బలంగా వినిపిస్తోంది. అయితే సాధారణ రీతిలోనే చంద్రబాబు తన నియోజకవర్గ పర్యటనకు వస్తే వైసిపి అడ్డంకులు సృష్టించి, ప్రజలను ఇబ్బందులు పెట్టిందనే ఆరోపణలు టిడిపినేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సమయంలో ఆదివారం ఉదయం టిడిపి అధినేత చంద్రబాబునాయుడును జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కలవడం, ఇరువురి మధ్య రాజకీయ అంశాలపై చర్చ జరిగిందనేది ఇప్పుడు రెండు జిల్లాల్లోని ఆయా పార్టీల నేతలు చర్చించుకుంటున్నారు. నిన్నటి వరకు రెండు పార్టీలు వేర్వేరుగా కార్యక్రమాలు చేపడుతూ వచ్చినా, ఆదివారం నాటి కలయికతో ఇక అధికార పార్టీపై, ప్రభుత్వంపై కలసి కట్టుగా పోరాటం చేసే అవకాశం ఉందనేది టిడిపి,జనసేన వర్గాల్లో మొదలైన చర్చ. ఇప్పటికే ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని 14 నియోజకవర్గాల్లో 2019 ఎన్నికల్లో 13 ఎమ్మెల్యే స్థానాలను అధికార వైసిపి నాయకులు గెలుచుకుని సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా, మంత్రులుగాకొనసాగుతున్నారు. వీరిలో అధికశాతం అధికార పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ప్రజలకు అందుబాటులో లేకపోతున్నారని, దీన్ని కొంతవరకు అవకాశంగా మలచుకుని బలంపుంజుకునే దిశగా రెండు పార్టీల కలయిక దోహదపడుతుందనే విశ్వాసం ఆ పార్టీల్లో వ్యక్తమవుతోంది. ఇంకా తిరుపతి,చిత్తూరు జిల్లాల్లో అధికార పార్టీ బలహీనంగా ఉన్నచోట్ల టిడిపితో కలసి జనసేన కూడా బలంగా తయారుకావాలనే నేతలు అభిప్రాయంతో ఉన్నారు. అనేక నియోజకవర్గాల్లో జనసేన పార్టీకి బలంగా ఓటు బ్యాంకు ఉందనే ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. అయితే ఇదే సమయంలో ఎన్నికలకు మరో ఏడాది సమయం ఉండటంతో అన్ని విధాలుగా నాయకులు, కార్యకర్తలు ప్రజల మద్దతు కూడగట్టుకునే కార్యక్రమాలు చేపట్టేలా కార్యాచరణ రూపొందించుకునే దిశగా వ్యూహం అమలుచేయడానికి చూడాలనే అభిప్రాయంతో ఉన్నట్లు చెబుతున్నారు. మరీ రానున్న రోజుల్లో రెండు పార్టీల సయోధ్య సీట్ల కేటాయింపులో ఎక్కడవరకు వెళుతుందనేది కూడా చర్చ మొదలైంది.

## విద్యుత్ బస్సుల పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్

-ప్రయాణీకుల స్పందన బాగుందని కితాబు



తిరుమల నుండి విద్యుత్ బస్సులో కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న కలెక్టర్ వెంకట రమణారెడ్డి..

తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 8 ప్రభాతవార్త:
తిరుపతి-తిరుమల మధ్య కాలుష్యరహిత వాతావరణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టిన విషయం విధితమే.అయితే ఈ బస్సుల పనితీరు,ప్రయాణీకుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకోవడానికి తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల నుండి తిరుపతికి ఆదివారం రోజున విద్యుత్ బస్సులో ప్రయాణించారు.కలెక్టర్‌తో పాటు ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చెంగల్‌రెడ్డి,డిప్యూటీ ఛీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.భాస్కర్,తిరుమల,అలిపిరి డిపో మేనేజర్లు పి.విశ్వనాథ్,హరిబాబులు కలిసి ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ బస్సులోని ప్రయాణీకులను బస్సులోని సౌకర్యాలు,ప్రయాణ అనుభవాన్ని అడిగి తెలుసుకున్నారు.ప్రయాణీకులు సైతం విద్యుత్ బస్సులో ప్రయాణం పట్ల 100 శాతం సంతృప్తిని వ్యక్తం చేసినట్లు ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ చెప్పారు.అనంతరం జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్‌లో జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 10 విద్యుత్ బస్సులను తిరుపతి-తిరుమల మధ్య ప్రవేశపెట్టింది.నాటి నుండి ఆ బస్సులు 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో విజయవంతంగా నడుస్తున్నాయన్నారు.ఇవి కాక మరో 28 బస్సులు తిరుపతికి చేరుకున్నాయని,రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాగానే వాటిని తిరుపతి-తిరుమల మధ్య,అలాగే తిరుమల-రేణిగుంట విమానాశ్రయం మధ్య త్వరలో ప్రారంభిస్తామన్నారు.పూర్తి స్థాయిలో 100 విద్యుత్ బస్సులు రాగానే తిరుపతి-తిరుమల మధ్య 50 బస్సులు,ఎయిర్‌పోర్టు నుండి తిరుమలకు 14,తిరుపతి-మదనపల్లి మధ్య 12,తిరుపతి-కడప 12,తిరుపతి-నెల్లూరు మధ్య 12 బస్సులు నడపనున్నట్లు చెంగల్‌రెడ్డి వివరించారు.

## తిరుపతి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ కార్యవర్గం ఏకగ్రీవం

-తిరుపతి జిల్లా విఆర్వో సంఘ అధ్యక్షుడుగా రామానుజపల్లి నాగరాజు





తిరుపతిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా రామానుజపల్లి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం తిరుపతి 150 బైపాస్ రోడ్డులోని ఓ కళ్యాణ మండపంలో తిరుపతి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా చిత్తూరు జిల్లా విఆర్వో సంఘం అధ్యక్షుడు బాలాజీ రెడ్డి, సహ ఎన్నికల అధికారిగా పి.అశోక్‌రెడ్డి వ్యవహరించారు. విఆర్వో సంఘ కార్యవర్గంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా ఆర్.నాగరాజు ప్రధాన కార్యధర్శిగా జి.మురళీ కృష్ణ, కోశాధికారిగా జి.భాస్కరయ్య, సహాధ్యక్షులుగా కె.ప్రసాద్‌బాబు, ఉపాధ్యక్షులుగా కె.చంద్రశేఖర్, సిహెచ్.మనోజ్‌కుమార్, జి.కిరణ్‌కుమార్, ఎం.నల్లయ్య, ఎం.చంద్రకళ, జాయింట్ సెక్రటరీలుగా వెంకటాచలపతి, ఓ.సుబ్రమణ్యం, ఎన్.భార్గవ్, ఎస్.శంకర్‌రెడ్డి, ఎస్.మొబీనా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం.రమేష్, టి.జగదీష్‌కుమార్, జి.నాగరాజు, ఎస్.సెనావుల్లా, క్రీడలు ప్రచార కార్యధర్శిగా పి.వెంకటరమణయ్య, కార్యవర్గ సభ్యులుగా జి.గురుస్వామి, జె.మునిభాస్కర్, కె.డిల్లెయ్య, ఇ.హేమాంబరదరావు, ఎస్.మాధవి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా జి.హేమంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన తిరుపతి జిల్లాకు నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన నాగరాజు గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు విఆర్వో సంఘ ఉపాధ్యక్షుడుగా, ప్రధాన కార్యయధర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సేవలు అందించి గ్రామ రెవెన్యూ అధికారులచే ప్రసంశలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రామానుజపల్లి నాగరాజు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరిస్తానని తెలిపారు. విఆర్వోలు ఎదుర్కొంటున్న పని ఒత్తిడి, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం నాగరాజు పలువరు విఆర్వోలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విఆర్వో సంఘ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర కార్యధర్శి అప్పలనాయుడు, ఏపిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షులు శివప్రసాద్, కోశాధికారి రూప్‌సాగర్, ఏపిజిఇఏ తిరుపతి జిల్లా అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, ప్రధాన కార్యధర్శి పద్మనాభం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ, తిరుపతి డివిజన్ అధ్యక్షుడు మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన జల్లికట్టు సంబరాలు

పోటెత్తిన యువజనం పోట్లగిత్తలతో పోరాటం





రామచంద్రాపురం, జనవరి 8 ప్రభాతవార్త:
మండల పరిధిలోని నూతుగుంటపల్లిలో ఆదివారం జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. ఏడాదికి ఒకమారు ఏరువాక ముగిశాక పశువులకు పూజలు నిర్వహించి పండుగ జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. ఇందులో భాగంగా పాడిరైతులు తమ ఆవులు, ఎద్దులను ఉదయాన్నే శుద్ధి జలాలతో శుభ్రం చేశారు. కొమ్ములను నున్నగా అరగదీసి వాటికి రంగులద్దారు. చెక్కను అందంగా మలిచి కొమ్ములకు కట్టి పౌరుషంతో రంకెలేస్తున్న పశువులను జనంలోకి వదలిపెట్టారు. పశువుల కొమ్ములకు కట్టిన పట్టీని సొంతం చేసుకోవడాన్ని పౌరుషానికి ప్రతీకగా భావించే యువత పోటెత్తిన ఉత్సాహంతో ముందుకు దూకారు. ఈ క్రమంలో పట్టీని సొంతం చేసుకునే వారు కొందరైతే, ఆ ప్రయత్నంలో గాయాల పాలైన వారు మరి కొందరు జల్లికట్టు సంబరాలను ఆస్వాదించారు.

## విద్యుత్ బస్సుల నిర్వహణకు ఐదెకెరాలు స్థలం

జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి



తిరుమల, జనవరి 8 ప్రభాతవార్త:
తిరుమల-తిరుపతి మధ్య నడిచే విద్యుత్ బస్సుల్లో ప్రయాణం కారులో కన్నా సుఖవంతమైన, సురక్షితమైన ప్రయాణంగా భక్తులు పేర్కొన్నారు. విద్యుత్ బస్సుల్లో ప్రయాణానికి వెంకన్న భక్తులు సుముఖత చూపుతుండటంతో అవసరమైన బస్సులు తీసుకువచ్చే దిశలో నిర్వహణకు ఐదుఎకరాల స్థలం కేటాయించేందుకు సిద్ధమవుతున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆదివారం ఉదయం రాంభగీచా బస్టాండు నుంచి విద్యుత్ బస్సులో తిరుపతికి ప్రయాణించారు.

### ఉష్ణోగ్రతలు

8/1/2023



- తిరుపతి 29 డిగ్రీలు
- చిత్తూరు 30 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 30 డిగ్రీలు
- వెంకటగిరి 31 డిగ్రీలు
- గూడూరు 31 డిగ్రీలు

### బంగారం ధరలు

8/1/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5, 221

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,696

### కోడిగ్రుడ్ల ధరలు

9/1/2023



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

## కల్యాణవేంకటేశ్వరుని ఆలయంలో పెరటాసి నెల సందడే..సందడి..

నారాయణవనం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :
నారాయణవనం కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో పెరటాసి నెల మొదటి శనివారం సందర్భంగా భక్తుల సందడి మొదలైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం స్వామి, అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కూడా కోవిడ్ నిబంధనను పాటిస్తూ స్వామి,అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## త్వరలో భక్తుల చేతిలో టిటిడి సకల సమాచారం!

### అన్నీ ఒకే యాప్‌లో శ్రీవారి సేవా కైంకర్యాలు వినొచ్చు!!

ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల:
కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతున్న నేపధ్యంలో ,వెంకన్న దర్శనంతోబాటు స్వామివారికి నిర్వహించే సేవల టిక్కెట్లను,గదుల సౌలభ్యాన్ని,టిటిడి నోటిఫికేషన్స్ వంటి సమాచారం నేరుగా భక్తుల చెంతకే అందుబాటులో తీసుకువచ్చే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఐటి విభాగం కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. గతంలో గోవిందయాప్ పేరుతో ప్రస్తుతం దేవుని పేరుస్పృశించేలా టిటిడి నూతన యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా శ్రీవారి భక్తులు దేశ విదేశాల్లో ఎక్కడ నుండైనా సులభంగా ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి సంబంధించిన సమాచారమేగాకుండా టిటిడి తీసుకునే అన్ని రకాల సకల సమాచారం భక్తులు సులభంగా పొందనున్నారు. ఇప్పటికే భక్తులు తిరుమలకు రావడానికి ముందుగానే ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వసతి కోసం గదులు బుక్‌చేసుకునే సదుపాయం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఇదీకూడా అనేక విధాలుగా అమలవుతోంది. అయితే అన్నీ ఒకేచోట అందుబాటులో ఉంచేలా టిటిడి ఒక నూతన యాప్‌ను రూపొందించింది, వీలైనంత త్వరలోనే భక్తుల చెంతకు దీన్ని



తీసుకువస్తున్నారు. అయితే రానున్న రోజుల్లో తిరుమలకు వచ్చే భక్తులకు అవసరమైన మొత్తం సమాచారంఒకేచోట లభించేలా ఒక యాప్ సిద్ధం చేశారు. తిరుమలకు సంబంధించిన పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో నూతన యాప్‌లో ఉంచనున్నారు. దర్శనం, సేవా టిక్కెట్లు, వసతి బుక్‌చేసుకునేందుకు వీలుగా ఏ రోజు ఏ సమయంలో ఎంతవరకు అందుబాటులో ఉన్నాయనే సమాచారం నూతన యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

**-శ్రీవారి సేవలు వినొచ్చు!:**

టిటిడి ఐటి విభాగం కొత్తగా రూపొందించి అందుబాటులోకి తీసుకువస్తున్న నూతన యాప్ ద్వారా భక్తులకు అద్భుత అవకాశం కలగనుంది. దీంతో ఏడుకొండల వెంకన్నకు తెల్లవారుజామున జరిగే సుప్రభాతం, తోమాల,అర్చన వంటి సేవల పూజా కార్యక్రమాలను వినేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది నిజంగా దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులకు లభించే అరుదైన అద్భుత అవకాశంగా టిటిడి అధికారులు భావిస్తున్నారు.

# వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి.

## -మండల తెదేపా అధ్యక్షులు ఆనంద్.

పెద్దపంజాణి జనవరి 08 ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని పెద్దపంజాణి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఆనంద్ పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు, పలమనేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి సూచనలతో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలకేంద్రమైన పెద్దపంజాణి పంచాయతీ పరిధిలోని దేవిరెడ్డివల్లి, రాచవల్లి, బొమ్మలకుంట, పెద్దపంజాణి, పంజాణి సత్రం, భద్రాచలం, బెరపల్లి గ్రామాల్లో ఇదేం ఖర్మ రాష్ట్రాని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు ప్రతిఇంటికి వెళ్ళి వారిని పలకరిస్తూ గత ప్రభుత్వంలో నిత్యావసరవస్తువులు, కరెంటు బిల్లులు , ఇసుక, ఇంటిపన్ను, చెత్తపన్ను, పెట్రోల్, డీజల్ ధరలు బాదుడే బాదుడు గురించి ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం అధికారం



లోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు పెంచిన విధ్యుత్ బిల్లులు ఇంటిపన్ను, ఇసుక తదితర విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నివిధాలా నష్టపోయామని చివరకు అర్హత ఉన్న పెన్షన్‌లకు నోటీసులుఇచ్చి తీసే కార్యక్రమం చేపడుతున్నారని రేషన్‌కార్డులను కూడా తోలగించే కార్యక్రమం చేపడున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షుడు నాగిరెడ్డి, తెదేపా ప్రధానకార్యదర్శి చలపతి, సుధాకర్ రెడ్డి, మాజీఎంపిపి మురళీకృష్ణ, మురహరిరెడ్డి, రోజారెడ్డి, మాజీ ఎంపిటీసీ ముబారక్‌తాజ్. నాగరాజు, షేక్‌నజీర్, సీఎం సలాం, ముజీమ్, కృష్ణారెడ్డి, డి.ఎం.బావజాన్, రసూల్, ఖాసింసాబ్, హబీబ్, జిలాని, గణపతి, వేమారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, శివ, నందగోపాల్ తధితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారికి మరమ్మతు పనులు

వార్తకు స్పందన

నారాయణవనం, జనవరి 8 ప్రభాతవార్త :



పుత్తూరు-చెన్నై జాతీయ రహదారి మరమ్మతుకు గురికావడంతో ఇటీవల వార్త దినపత్రికలో కథనం ప్రచురించడం జరిగింది. పుత్తూరు నుంచి ఊతుకోట వరకు ఎక్కడ పడితే అక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురైనారు. ఈ విషయాన్ని వార్త దినపత్రికలో ప్రచురించడంతో నేషనల్ హేవే అధికారులు ఆదివారం మరమ్మతుకు గురైనా గుంతలను పూడ్చారు.

## నేడు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

నారాయణవనం, జనవరి 8 ప్రభాతవార్త :

సోమవారం మండలంలోని వెత్తలతడుకు, కీళగరంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ గుణశేఖర్, మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు తెలిపారు. ఉదయం 9.30గంటలకు వెత్తలతడుకు, 11 గంటలకు వెత్తలతడుకు ఆదిఆంధ్రవాడ, 12గంటలకు చిరంజీవి ఎస్టీకాలనీ, 2గంటలకుకీళగరంఎస్సీ కాలనీ, 3గంటలకుకీళగరం గ్రామంలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

## ఘనంగా సాగుతున్న ఆండాల్ అమ్మవారి ఉత్సవం

నారాయణవనం, జనవరి 8 ప్రభాతవార్త :



నారాయణవనంలో ప్రసిద్ది చెందిన పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని ఆలయంలో వెలసిన ఆండాల్ అమ్మవారి ఆలయంలో ఆదివారం రెండవ రోజు ఉత్సవాల సందర్భంగా తిరుచ్చివాహనంపై ఊరేగారు. టిటిడి అధికారులు ఈ ఉత్సవాలు ఏడురోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయపర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో రెండవ రోజు ఆదివారం ఉదయం అమ్మవారి ఆలయంలో శుద్ధి, నిత్యపూజాకార్యక్రమాలను నిర్వహించిన తర్వాత అమ్మవారిని తిరుప్పావై ప్రవచనంతో మేల్కొల్పారు. అనంతరం అభిషేకం చేసిన తర్వాత వివిధ రకాల పుష్పాలతో సుమనోరంగా అలంకరించారు. అనంతరం అమ్మవారిని ఉదయం 6 గంటలకు తిరుచ్చివాహనంపై అధిరోహించిన తర్వాత పురవీధుల్లో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. భక్తులు

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## గణనాధుని దర్శించుకున్న ఎమ్మెల్సీ అశోక్‌బాబు



కాణిపాకం, జనవరి 8 ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ అశోక్‌బాబు కుటుంబసమేతంగా ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాలాజినాయుడు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.

## పట్టపగలే ద్విచక్రవాహనం చోరీ

కుప్పంరూరల్, జనవరి 8 ప్రభాతవార్త

కుప్పం పట్టణం టిబి రోడ్‌లో ఆదివారం పట్టపగలే ఓ టువీలర్‌ను గుర్తు తెలియని యువకుడు చోరీ చేశాడు. టిబి రోడ్‌లో సుముఖాస్ హోటల్ ప్రాంతంలో ఆపి ఉన్న ఓ టువీలర్‌ను గుర్తు తెలియని యువకుడు చోరీ చేసితీసుకెళ్లాడు.



## భక్తులతో పోటెత్తిన బోయకొండ

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 6 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కొండ దినాన్ని పురష్కరించుకొని అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేకాభిషేకం, అలంకరణగావించారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలిరావడంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. ఆలయ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఓ చంద్రమౌళి, అధికార, అర్చక, సిబ్బంది యాత్రీకులకు సేవలందించారు.

## ఘనంగా శ్రీగోదాదేవి కళ్యాణోత్సవం



కుప్పంరూరల్, జనవరి 8 ప్రభాతవార్త

స్థానిక కొత్తపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఘనంగా శ్రీ గోదాదేవి సమేత సంతాన గోపాలకృష్ణస్వామి కళ్యాణోత్సవంను నిర్వహించారు. ఈసందర్భంగా స్వామిఅమ్మవార్లకు విశేషాలంకరణ చేసి వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో అర్చకులు డా॥ సోమశేఖరశాస్త్రి, ఆర్యవైశ్య సంఘం నేతలు, కుసుమపుత్రి మహిళామండలి, వాసవి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల కుటుంబాలకు ఉచిత వైద్యసేవలు అందిస్తా

- మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్
- ఆటోనగర్ ఏర్పాటుకు కృషి.. స్థలం కొనుగోలుకు 25వేల విరాళం

కుప్పం, జనవరి 8 ప్రభాతవార్త

కుప్పంలోని ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్, మెకానికల్, వెల్డర్ కార్మికుల కుటుంబాలకు త్వరలో హెల్త్‌కార్డులు అందించి తమ ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు అందిస్తామని కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కార్మిక భవనంలో జరిగిన సమావేశంలో ఛైర్మన్ మాట్లాడారు. ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆటోనగర్ స్థలం కొనుగోలుకు తనవంతుగా 25వేల విరాళాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఆటోనగర్ ఏర్పాటు విషయంగా చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామన్నారు. కుప్పం స్మశాన వాటికకు త్వరలో నీటి సరఫరా



చేయిస్తామన్నారు. కార్మికులు అన్ని విధాలా తాము అండగా ఉంటామన్నారు. కార్మికులు కూడా వైకాపాకు అండగా నిలిచి కుప్పం ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం కార్మికులకు చెక్కులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, కార్మిక నేత ఆర్. రంగయ్య, యూనియన్ అధ్యక్షుడు శివకుమార్, కౌన్సిలర్ నాగరాజు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## షార్ కాంట్రాక్టర్లు లేబరు చట్టాలను అమలు చేయండి

శ్రీహరికోట (తడ), జనవరి 8 ప్రభాతవార్త

శ్రీహరికోట సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో షార్ కాంట్రాక్టర్లు లేబర్ చట్టాలను అమలు చేయాలని సిఐటియు అనుబంధ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం షార్‌కు సమీపంలోని సూళ్లూరుపేట మండలం అటకానితిప్పలో సిఐటియు అనుబంధ యూనియన్ సూళ్లూరుపేట కార్మిక సమాఖ్య సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు సాంబశివయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాల గురించి సభ్యులకు తెలియజేశారు. కాంట్రాక్టర్లు కార్మికులకు పెరిగిన కరువుభత్య బకాయిలు ఇవ్వడం లేదని, వేజ్ వివరాల స్లిప్‌లు అందించడం లేదని, అవసరానికి కూడా సెలవులు ఇవ్వలేకపోతున్నారని చెప్పారు. తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షుడు అల్లెయ్య తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా 11 మంది టీమ్ లీడర్లను ఎన్నుకొని కార్మికులకు అండగా పోరాడాలని నిర్ణయించారు. సూళ్లూరుపేటలోని షార్ కాలనీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులు, సిఐటియు నాయకులు బాలు, సత్య తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా నేదురుమల్లి జన్మదిన వేడుకలు

కోట, జనవరి 8 ప్రభాతవార్త



రాష్ట్ర డెవలప్‌మెంట్ కమ్యూనిటి బోర్డ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, ఎన్‌బికెఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను కోట మండలం విద్యానగర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా అన్ని విభాగాధిపతులు కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు హరనాథరెడ్డి, రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను రామ్‌కుమార్‌రెడ్డి మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎన్‌బికెఆర్ విద్యాసంస్థలను ప్రగతిపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాంకుమార్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



బాలాయపల్లి, జనవరి 8, ప్రభాతవార్త:

నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, జిల్లా పార్టీ అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పార్టీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, జయంపు సొసైటీ అధ్యక్షులు వెందోటి భాస్కర్‌రెడ్డి, జయంపు సొసైటీ అధ్యక్షులు వెందోటి కార్తీక్‌రెడ్డి తదితర నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారుజ. అందరం మీ వెంటే నడుస్తామని పలువురు నాయకులు ఆయనకు తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వాన్ని నిలబెట్టుకుందాం

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట, జనవరి 8 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కలిసికట్టుగా పోరాడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమావేశం నాయుడుపేటలోని కెఎంఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. ప్రజలకు సంక్షేమపథకాలుఅందాలంటేమళ్లీజగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. అలా జరగని పక్షంలో పేద ప్రజలు నష్టపోతారని, అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. తిరుపతి



ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ గతంలో 2014, 2019 ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో కష్టపడి పనిచేసి మంచి మెజారిటీ అందించారని, రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మ కంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అవకాశం కల్పిస్తుందని, అందరం ఏకతాటిపై నడవాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సూళ్లూరుపేట పరిశీలకులు సుధీర్‌రెడ్డి, శ్రీచెంగాళమ్మ ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయి

కోట, జనవరి 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయని ఎన్నికలు ఎప్పుడు జరిగినా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ చెప్పారు. ఆదివారం రాత్రి కోట మండలం కేశవరం పంచాయతీలోని రాఘవాపురం గ్రామంలో ఇదేమి ఖర్మ అనే కార్యక్రమంలో పాశం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమర్జెన్సీ రోజులను తలపించే విధంగా కొత్త కొత్త జీఓలను తెరపైకి తెస్తున్నారని చెప్పారు. పోలీసులను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణను ఎవరూ ఆపలేరన్నారు. తమ నాయకుడు అధికారంలోకి వస్తే మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సర్పంచ్ మధుసూదన్ యాదవ్, మండల టిడిపి కన్వీనర్ సర్వోత్తమరెడ్డి, మాజీ ఎంపిపి కందల బాలకృష్ణ యాదవ్, ఎంపిటిసి దారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి



తడ, జనవరి 8 ప్రభాతవార్త

తడ మండలం కారూరులో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కారూరు వీధుల్లో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని నెలవల ధ్వజమెత్తారు. పార్టీ పరిశీలకురాలు పర్వీన్‌తాజ్, మాజీ జడ్పిటిసి బొమ్మన్ శ్రీధర్, టిడిపి బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి టికె శ్రీనివాసన్, మండల ప్రధాన కార్యదర్శి ఆర్.నీలకంఠం, పార్టీ నాయకులు జీవా, సెల్వం, పళణి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం

కుప్పం, జనవరి 8 ప్రభాతవార్త



మున్సిపల్ పరిధి తొమ్మిదో వార్డు మోడల్ కాలనీలో డ్రైనేజీ సమస్యను మున్సిపల్ రెండో వైస్ ఛైర్మన్ ఎస్‌డి హఫీజ్ పరిష్కరించారు. మురుగునీరు బయటకు వెళ్లేలా నూతన పైపులైను వేయించడంతో పాటు ఛాంబరు నిర్మించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ వైస్‌ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## విఆర్‌ఓల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కరణం ప్రసాద్



రామచంద్రాపురం, జనవరి 8 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా విఆర్‌ఓల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కమ్మపల్లి విఆర్‌ఓగా పనిచేస్తున్న కరణం ప్రసాద్ ఎన్నికయ్యారు. ఆదివారం తిరుపతిలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన సంఘం ఎన్నికలలో ఆయన విజయం సాధించారు. ప్రసాద్ ఎన్నిక పట్ల మండల విఆర్‌ఓలు సతీష్, విజయభాస్కర్ రెడ్డి, బాబుఖాన్, సాయిప్రసాద్, శ్రీనివాసులు, వర్మ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# వాకాడులో రామ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

వాకాడు, జనవరి 8, ప్రభాతవార్త

రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం వాకాడుతో ఘనంగా నిర్వహించారు. వాకాడు ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ బండి వెంకటరమణమ్మ, మాజీ చెరువు సంఘ అధ్యక్షులు యల్లాంటి శివరామిరెడ్డి , గూడూరు సుధాకర్ రెడ్డి,



నెల్లూరు పెంచల్ రెడ్డి, వాకాటి రవికుమార్, కిషోర్ కుమార్, వాకాడు కార్యకర్తలు నాయకులు సమక్షంలో భారీ కేకును కట్ చేసి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి కేక్‌ని కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాం కుమార్ రెడ్డి రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించలన్నారు.

# వైకాపా పాలనలో సామాన్యమానవుడి జీవనం దుర్భరం

**-విజయకుమార్**

**శ్రీకాళహస్తి, జనవరి 8 ప్రభాతవార్త**

నేటి వైకాపా ప్రభుత్వంలో సామాన్యమానవుడు జీవనం సాగించలేని పరిస్థితి నెలకొందని, మార్కెట్‌లో సామాన్యులు జీవనం సాగించే పరిస్థితి లేదని పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని పట్టణంలోని 32వ వార్డులో ఇన్‌ఛార్జి పోలూరుశ్రీనివాసులురెడ్డి, రుకేష్, షఫి, ముని, వెంకటేష్, కందస్వామిరెడ్డి, నాగరాజు, మునిరాజా, సుబ్బారెడ్డి, గిరి, బత్తెయ్య, బాబు, రాజు, చిన్న, రమేష్, నాగరాజు, సాయి, మధుల ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలతో మమేకమై గత ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులు, విద్యుత్ బిల్లులు, ఇసుక, ఇంటి పన్నులు ఎలా ఉన్నాయి ఈ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత



నిత్యావసర వస్తువులు, విద్యుత్ బిల్లులు, ఇసుక, ఇంటిపన్నులు, మహిళలకు భద్రత, మూడు రాజధానులు కావాలా, ఒక్క రాజధాని కావాలా తదితర విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వార్డు ప్రజలు వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని విధాలుగా నష్టపోయామని చివరికి అర్హత ఉన్న పెన్షన్లు, రేషన్‌కార్డులు కూడా తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రెడ్డివారిగురవారెడ్డి, దశరధాచారి, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పోలూరుశ్రీనివాసులురెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఉమేష్‌రావు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి), మాజీ మున్సిపల్ ఛైర్మన్ మిన్నల్‌రవి, పార్టీ నాయకులు బిజె.ప్రసాద్, గోపి, ప్రతాప్, జిలానీభాష, ప్రసాద్‌రావు, మునిరాజయాదవ్, ప్రతాప్, దిలీప్‌కుమార్, కోబాకలక్ష్మణ్, మురళీ, దొరబాబు, సాయి, కాసరం రమేష్, కిషోర్, గౌతంరెడ్డి, యాదగిరి, మణి, శివ, సురేష్‌నాయుడు, శ్రీలక్ష్మి, మునికృష్ణ,డివి.నారాయణ, భాస్కర్‌గౌడ్, ఖాదర్‌బాష, హేమంత్, సూరి, సుబ్రమణ్యం, కృష్ణమనాయుడు, మహ్మద్‌రఫి, సునీల్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు 32వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సైకో పాలన వద్దు..సైకిల్ పాలనే రావాలి..

**పొయ్య గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమం**

**తొట్టంబేడు, జనవరి 8 ప్రభాతవార్త**



సైకోపాలన వద్దు..సైకిల్ పాలనే రావాలని..ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచుకున్నారని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు గాలిమురళీ నాయు డు అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌లు ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని పొయ్య పంచాయతీలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా గాలిమురళీనాయుడు మాట్లాడుతూ స్వర్గీయ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి, దివంగతనేత ఆలయ ఛైర్మన్ పోతుగుంటగురవయ్యానాయుడుల సహకారంతో అభివృద్ధిచెందిందని, అయితే ప్రస్తుతం రోడ్లు, పారిశుద్యం అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజలు తెదేపా నాయకులుకు వివరించారు. అంతేకాకుండా పంచాయతీలోని వృద్ధాప్య ఫించన్లు, వితంతు ఫించన్లు, ఒంటరి మహిళ ఫించన్లు, విద్యుత్‌లైన్లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని నేడు నిరుపేదలు కూడా జీవనం సాగించే స్థితిలో లేరన్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి ఏమీలేదన్నారు. రాబోవు ఎన్నికల్లో తమ పంచాయతీ పరిధిలో తెలుగుదేశానికి అత్యధిక మెజారిటీ సాధిస్తామని గ్రామస్తులు భరోసా ఇచ్చారు. రైతులకు ఎరువుల కొరతను సృష్టించిన వైకాపాను సాగనంపే రోజులు దగ్గరున్నాయని ప్రజలే బుద్ధిచెప్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి విజయనాయుడు, బత్తెయ్య, గాలిసురేంద్రనాయుడు, వివేకానందనాయుడు, సురేష్, మణి, మునిరాజ ఆచారి, గురవయ్యఆచారి, వెంకటరత్నం, రాజేష్, కాంతరావు, పవన్‌కుమార్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమనిర్వాహకురాలికి సత్కారం

**తొట్టంబేడు, జనవరి 8 ప్రభాతవార్త**



మండలంలోని శివనాథపురం గ్రామం లో అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకుల్లో ఒకరైన సరోజనమ్మ 85వ పుట్టిన రోజు సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి ఛైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు హాజరై సరోజనమ్మ వద్ద కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంజూరు తారకశ్రీనివాసులు మాట్లా డు తూ సుమారు 22సంవత్సరాలు గా ఆశ్రమంలో ఉంటునన 30 మంది వృద్ధులను సొంత అమ్మలుగా చూసుకుంటున్నారని తెలిపారు. సరోజనమ్మ తల్లి జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. అనంతరం ఆమెను సత్కరించి స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకురాలు భూలక్ష్మి, జయంతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు ఎరువుల కొరత లేకుండా చూస్తున్నాం

**-వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు**

**.శ్రీకాళహస్తి, జనవరి 8 ప్రభాతవార్త**



అన్నదాతలకు ఎరువుల కొరత లేకుండా చూస్తున్నామని అవసరమైన వారికి సంబందిత ఆర్‌బికెల ద్వారా రైతులకు అందిస్తున్నామని శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రమణ్యం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి డివిజన్‌లోని శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల్లో ఇప్పటి వరకు 39,820ఎకరాల వరకు వరి, వేరుశనగ మరియు మినుము పంటలు సాగుచేయడమైందని, ఇప్పటి వరకు మూడు మండలాల పరిధిలోని 56 రైతు భరోఉసా కేంద్రాలకు 1685టన్నులు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు 170 టన్నులు, డిఏపి 137 టన్నులు, ఎఓపి 10 టన్నులు సరఫరా చేసినట్లు వివరించారు. గత కొన్ని రోజులుగా యూరియా కొరత ఉందని చెబుతున్నారని ఇదికాకుండా ప్రైవేటు డీలర్ల ద్వారా వివిధ రకాల ఎరువులు సరఫరా చేయడం జరుగుతోందన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మూడు మండలాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలకు అవసరమైన వరకు ప్రతి రైతుకు ఎరువులు అందించాలని తెలిపారు. అన్నదాతలకు ఎరువుల కొరతలేకుండా చూస్తామని తెలిపారు.

## గుడివాడ అమరనాథ్ మాట్లాడడం నేర్చుకో..తెదేపా

**శ్రీకాళహస్తి, జనవరి 8 ప్రభాతవార్త**



తెలుగునేలకు, తెలుగుతల్లికి విశేష గుర్తింపు తీసుకొచ్చిన కళామతల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ నందమూరి తారకరామారావు వంశాన్ని అగౌరవపరచే విధంగా ప్రవర్తించిన రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మర్యాద ఇచ్చి పుచ్చుకోవడం తెలుసుకుంటే మంచిదని తెలుగుదేశంపార్టీ వాణిజ్య విభాగం తిరుపతి పార్లమెంటు కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న పాత్రలతో అటు నటనా రంగంలోను, ఇటు ప్రజా ప్రతినిధిగా హిందూపురం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ మచ్చలేని మనిషిగా గౌరవించబడుతున్న నందమూరి బాలకృష్ణను విమర్శించిన గుడివాడ అమర్‌నాథ్‌కు మర్యాద నేర్పించడానికి నందమూరి అభిమానులు సిద్ధంగా ఉన్నారని ధ్వజమెత్తారు. నటనకు వయస్సు అనేది అడ్డంకి కాబోదనే విషయాన్ని కూడా తెలుసుకోకుండా నందమూరి బాలకృష్ణను బాలయ్య తాత అని వెటకారంగా సంబోదించిన గుడివాడ అమర్‌నాథ్ అనే ఒక అజ్ఞాని రాష్ట్ర మంత్రిగా ఉండడం ప్రజల దౌర్భాగ్యం అని ఎద్దేవా చేశారు. బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ద్వారా దేశంలోని ఎంతోమంది రోగులకు విశేష సేవలందిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా లాభాపేక్షలేని సేవలందిస్తున్న బాలయ్య గురించి ఇంకోసారి అమర్యాదగా ఎవరైనా తప్పుగా మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ సహకార బ్యాంకు మాజీ అధ్యక్షుడు డివినారాయణ, మాజీ డైరెక్టర్ ఖాదర్‌బాషా, తెలుగుదేశంపార్టీబిసివిభాగంశ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకుడుబీమాలభాస్కర్, వంశీకృష్ణపాల్గొన్నారు.

## సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మోహన మురళి

**వెదురుకుప్పం, జనవరి 8 ప్రభాతవార్త:**

వెదురుకుప్పం మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ నందు చవటగుంట యువత ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్‌ను టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి, మాజీ ఎంపిటిసి పి. మోహన మురళి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో అన్ని మండలాల నుండి యువత పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. చైతన్య కన్‌స్ట్రక్షన్ అధినేత చైతన్యకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పోటీలో విజేతలైన వారికి మొదటి బహుమతిగా 3 వేల 111 రూ!7లు, రెండవ బహుమతిగా 2 వేల 222 రూ॥లు ఇవ్వడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌యాదవ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఢిల్లీ, గాంధీ, భాస్కర్, తులసి, నవీన్, ప్రవీన్, జయ, భరత్, దయానందం, తదితరులు పాల్గొన్నారు.

## రాజులపాళెం గిరిజన కాలనీలో ముగ్గుల పోటీలు

**శ్రీకాళహస్తిరూరల్, జనవరి 8 ప్రభాతవార్త**



ఏర్పేడు మండలం రాజుల పాళెం గిరిజన కాలనీలో ఆదివారం యువనేస్తం అసోసియేషన్ సారధ్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అందజేస్తారని నిర్వాహకులు అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఆదివారంనాటిపోటీలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ భారతీయ సంప్రదాయం మహోన్నతమైనదన్నారు. అయితే మన సంప్రదాయాలను నేటితరం విస్మరిస్తుంది. పాశ్చాత్య మోజులోఈ తరం మునిగి తేలుతూక్రమశిక్షణ కల్గిన మన సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. ఈ వాతావరణాన్ని మార్చటానికి యువనేస్తం ప్రయత్నించటం అభినందనీయం అన్నారు. నేడు సమాజంలో గిరిజనులు ఎంతో వెనుక బడి ఉన్నారన్నారు. ప్రభుత్వాలు గిరిజనులకుఎన్నో వెసులుబాట్లు కల్పిస్తున్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం సూచించారు. తమ ఆసుపత్రి సారధ్యంలో ఇక్కడ ప్రజలకు నిత్యం వైద్య సదుపాయాలు అవసరమైతే అందిస్తామని తెలిపారు. అనంతరం ముగ్గులపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈకార్యక్రమాల్లోన్యాయవాది తిరుమల రెడ్డి, మురళి, హిమబిందు, కన్వీనర్ హనుమంతునాయక్, కార్యదర్శి జస్వంత్, చారటబుల్ ట్రస్టు అధ్యక్షుడు వినోద్, కోశాధికారి మునెమ్మ, మునిరెడ్డి, తిరుపాల్, మునిభూషణ్, శ్రీహరి, మహేష్, దస్తగిరి వైష్ణవి, మమత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బృందమ్మ కాలనీలో ఉచిత వైద్యశిబిరం

**శ్రీకాళహస్తి, జనవరి 8 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి మున్సిపల్‌పరిధిలోని బృందమ్మ కాలనీలో ఆదివారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ సారధ్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వాతావరణం మారి జనం సీజనల్ వ్యాధుల బారిన పడుతున్న తరుణంలో పట్టణానికి సమీపంలోని బృందమ్మ కాలనీలో విష జ్వరాలు రాజ్యమేలుతున్నాయని తెలుసుకున్న శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఎంజిఎం కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులతో చర్చించి ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఇక్కడ సుమారు వందమందికి పైగా వైద్యపరీక్షలు జరిపించుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణిచేసారు. శిబిరాన్ని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి ప్రారంభించారు. ఆసుపత్రి డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలతో పాటు తూర్పు మండలాల్లో ప్రజలకు కార్పొరేట్ వైద్యసదుపాయాల కోసం ఎంజిఎం వైద్యసంస్థలను ఏర్పాటు చేసామని వివరించారు. సేవా కార్యక్రమాల్లో తామూ భాగస్వాములౌతామని వివరించారు. ఈ శిబిరంలో డాక్టర్లు వివేక్, తేజస్వీని, దినేష్, అభిషేక్ తమ సేవలందించారు. ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు సహకరించారు.

## శివయ్య సేవలో దేవాదాయశాఖ మంత్రి కుమారుడు

**శ్రీకాళహస్తి, జనవరి 8 ప్రభాతవార్త**



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువును ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కుమారుడు కొట్టు విశాల్ సతీసమేతంగా స్వామి వారి దర్శనం చేసుకున్నారు. వారిరాక సందర్భంగా దక్షిణ గోపురం వద్ద ఎఇఓ సతీష్‌మాలిక్ స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లను ఆలయ ఇన్సె పెక్టర్లు హరియాదవ్, సురేష్‌రెడ్డిలు పర్యవేక్షించారు.

## వసతిగృహాల్లో వైద్యశిబిరం

**-విద్యార్థులకు వైద్యపరీక్షలు**

**.తొట్టంబేడు, జనవరి 8 ప్రభాతవార్త**



తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రవీణ్‌లు వైద్యఆరోగ్య సిబ్బందితో వెనుకబడిన తరగతుల బాలికల వసతిగృహం, షెడ్యూలు కులాల బాలికల వసతిగృహం 1,2లను సందర్శించి బాలికల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి మందులను అందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు తప్పక పాటించాలని జలుబు, దగ్గులకు చికిత్సలు అందించి మందులు పంపిణీచేశారు. పరిశుభ్రత, ఆవశ్యకత, దోమల వ్యాధులకు గురికాకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి హెల్త్ సూపర్‌వైజర్ కామరాజు వివరించారు. మొత్తం 248మందికి వైద్యపరీక్షలునిర్వహించివారికికావాల్సి నమందులనుఅందించారు. కార్యక్రమంలో వార్డెన్లు విజయకుమారి, హేమలత, ఎఎన్ఎంలుసుధ, డిల్లీరాణి, ఎంల్‌హెచ్‌పిలులిఖిత్‌కుమార్, ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఓంశక్తి ఆలయంలో ఇరుముడి ఉత్సవాలు

**నగరి, జనవరి 8 ప్రభాతవార్త:**



నగరి పట్టణంలో మేల్‌మరువత్తూరు ఆదిపరాశక్తి ఆలయంలో ఆదివారం ఇరుముడి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిశూలానికి అమ్మవారి అలంకరణ చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అమ్మవారికి అష్టోత్తర కుంకుమార్చన చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. నగరి పరిసర ప్రాంత భక్తులు ఇరుముడి ఉత్సవాల్లో పాల్గొని ఇరుముళ్లు కట్టుకున్నారు. ఉభయదారులకు ఆలయ మర్యాదలతో ప్రసాదం అందించారు.

# తిరుపతి డివిజన్

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు

**తిరుపతి (క్రీడ), జనవరి 8, ప్రభాతవార్త**



క్రీడాప్రాధికార సంస్థ విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, తిరుపతి వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రెజ్లింగ్ శాప్ లీగ్ పోటీలు ఆదివారం శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఇందులో ఎంపికైన అండర్ 17 బాలురు ఫ్రీస్టైల్, గ్రీకోరామన్, బాలికలు ఫ్రీస్టైలు కేటగిరిలలో 11,12వ తేదీలలో అనంతపురంలోని దిమ్మగుడి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని సెట్విన్ సిఇఓ మురళీ కృష్ణ తెలిపారు.

## నోరు పారేసుకుని ఇష్టారీతిలో మాట్లాడితే చూస్తూ ఊరుకోం

**– తగిన సమాధానం చెబుతాం టీడీపీ హెచ్చరిక**

**నగరి, జనవరి 8 ప్రభాతవార్త:**



జగన్మోహన్‌రెడ్డి తన పీఠానికి బీటలు బారుతున్నాయన్న భయంతో బరితెగించి ప్రతిక్షాల గొంతు నొక్కడమే ఏజెండగా జీవో నెం.1గా తెచ్చారని టీడీపీ నాయకులు హెచ్చరించారు. ఆదివారం నగరిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేగా సొంత నియోజకవర్గంలో తిరగకుండా పోలీసులు అడ్డుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. తమ నేత వద్దకు వస్తున్న ప్రజలను అడ్డుకుని విచక్షణ లేకుండా వారిని లాఠీలతో చితక బాది కేసులు అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్యమా...? రాచరికమా ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి బెంబేలెత్తిన జగన్మోహన్‌రెడ్డి కందుకూరు, గుంటూరు దరదృష్టకరమైన సంఘటనలను సాకుగా చూపి చంద్రబాబు జనంలోకి వెళ్ళకుండా కుట్ర పన్నారు. నోరుపారేసుకుని హద్దు దాటి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బూతులుమాట్లాడడం, సంస్కార హీనంగా తిట్టడానికి ప్రజలు ఎన్నుకోలేదని, ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని, అభివృద్ధి చేస్తారని గెలిపిస్తే బూతులు మాట్లాడడమే పనిగా వైసీపీ నాయకులు పని చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ద్వారా సహాయ సహకారాలు అందజేస్తా - రామ్మోహన్

**రేణిగుంట, జనవరి 8 ప్రభాతవార్త:**



పార్టీలకతీతంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ద్వారా బ్రాహ్మణులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని రేణిగుం మండల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రామ్మోహన్ అన్నారు. రేణిగుంట బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణులకు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ముగ్గుల పోటీలు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక జిల్లా, తిరుపతి బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబరు శేషగిరిరావు, మాజీ మెంబరు చిత్రపు హనుమంతరావు, డాక్టర్ స్వాతి, డా. రమేష్, రేణిగుంట బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు రామ్మోహన్, ఉపాధ్యక్షుడు రెడ్డి ప్రకాష్, కార్యదర్శి వెన్నెలకంటి, కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి పంకజమ్మ, ట్రెజరర్‌శివకుమార్, ఎగ్జిక్యూటివ్‌మెంబర్లు అశోక్, ఉమాదేవి, రాజ్యలక్ష్మి, దీవన్ గణేష్‌లు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతి క్రైం, జనవరి 8, ప్రభాతవార్త**



ఉరివేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అలిపిరి ఎస్ఐ నరసింహారావు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కేశవముడి రవి (50) కూలి పని చేసుకుని జీవిస్తున్నాడు. భార్య కుమారుడతో మంగళం కాలనీలో నివాసం ఉన్నాడు. శనివారం మద్యం సేవించద్దు అని భార్య భర్తల మధ్య చిన్నపాటి గొడవపడ్డారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఫ్యాన్‌కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు చూసి పోలీసుకులు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని రుయా హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇన్స్పైర్ అవార్డుకు మోడల్ స్కూలు విద్యార్థులు ఎంపిక

**కేవీబీ పురం, జనవరి 8 ప్రభాతవార్త:**





ఏపీ మోడల్ స్కూలులో చదివే ఇద్దరు విద్యార్థులు ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి.మోహన్‌రెడ్డి నేడు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. 8వ తరగతి చదువుతున్న కె.దర్శన్, 9వ తరగతి చదువుతున్న ఎం.దేవకిలు 2022-23 సంబంధించి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగావిద్యార్థులుకళాశాల సిబ్బంది, అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందిం చారు.

## ధ్యానం(మెడిటేషన్)పై అవగాహన సదస్సు

**పుత్తూరురూరల్, జనవరి 8 ప్రభాతవార్త:**



పుత్తూరు త్రినేత్ర పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయంలో ధ్యానంపై అవగాహన సదస్సు జరిగింది. పలమనేరు నుంచి జి.సి.బాలాజీ పాల్గొని భగవద్గీతంలోని శ్లోకాలు సవివరణాత్మకంగా వివరిస్తూ ధ్యానం అంతరార్థం ప్రాముఖ్యత తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ధ్యానాన్ని అలవాటుగా చేసుకుని ఆచరించాలని, ఆధ్యాత్మికంగా ఎదగాలని సూచించారు. శరీర, మానసిక ఒత్తిడి నుంచి బయట పడాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని, శరీరంలో సకల రోగాలు అనవసరమైన ఒత్తిడుల వలన సైకో సోమాటిక్ వ్యాధులుగా వస్తున్నాయని, ప్రతిరోజు ఎవరి వయసు ఎంతో అన్ని నిమిషాలు ధ్యానం అలవాటు చేసుకోవాలని తెలిపారు. త్రినేత్ర పిరమిడ్‌లో ప్రతిరోజు ఉదయం 5 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు యోగా, ఉదయం 9 నుంచి సాయంత్రం 6.30 వరకు ధ్యానం ఉచితంగా నేర్పిస్తున్నారు. ఆసక్తిగల ఎవరైనా వచ్చి నేర్చుకోవచ్చునని యోగా మాస్టర్ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. కార్యక్రమంలో పుత్తూరు, పరిసర ప్రాంతాల్లోని ధ్యానంలో పాల్గొన్నారు.

## శ్రీ ద్రౌపదీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**పుత్తూరురూరల్, జనవరి 8 ప్రభాతవార్త:**



పుత్తూరు పట్టణంలో వెలసిన శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజులస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ హరి, శ్రీ వెంకటముని ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు కూడా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బాలముత్తు మోహన్, పాలకమండలి సభ్యులు గీతా సేవా సమాజ సభ్యులు పళ్లిపట్టు పళని మొదలి గీతా సేవా సమాజ సభ్యులు నాగభూషణం, కె.సత్యనారాయణ, వడివేలురెడ్డి, మురళీకృష్ణ, తిరుప్పావై ప్రవచనకులు శ్రీ గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పలు ఆలయాల్లో కూడా ధనుర్మాస పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారి, అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు.

# లక్ష్య సాధనే యువతకు మార్గదర్శకం - పవిత్రరెడ్డి

**రేణిగుంట, జనవరి 8 ప్రభాతవార్త:**

యువత లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని మార్గదర్శకంగా తీసుకుని పయనించినప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని రేణిగుంట మండల వైకాపా ఇన్‌చార్జి బియ్యపు పవిత్రరెడ్డి అన్నారు. రేణిగుంట బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాంచాలి నగర్ యూత్, సర్పంచ్ నాగేషం కుమారుడు ప్రభు మిత్ర బృందం నిర్వహించిన రేణిగుంట ఫుట్‌బాల్ టోర్నీ ఆదివారం ముగిసింది. రేణిగుంట మండల వైకాపా ఇన్‌చార్జి పవిత్రరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. టోర్నీలో 12 జట్లు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.



ఫైనల్ మ్యాచ్‌లో తిరుపతి డైనమోస్, రేణిగుంట లైన్స్ జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. గెలుపొందిన విజేతలకు పవిత్రరెడ్డి కప్పులు, అత్యంత ప్రతిభకనబరచిన క్రీడాకారులకు పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతను చెడు వ్యసనాలకు దూరం చేయగల శక్తి క్రీడలకు మాత్రమే ఉందని, యువత వాటి పట్ల ఆసక్తి పెంచుకుని దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా కీర్తి గడించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేషం, పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ఆ పల్లెలకు ఎలా వెళ్ళాలి...!!

## -గులక మన్ను క్వారీలతో వైకాపాకు తలనొప్పి..?




సత్యవేడు, జనవరి 8, ప్రభాతవార్త:

మీకు మంచి జరిగిందంటే జగన్‌ను ఆశీర్వదించండి అంటూ..వైకాపా అధినేత ఇటీవల పలు కార్యక్రమాల్లో ప్రజలను కోరుతున్నారు. ఇంత వరకూ భాగుంది. వాస్తవానికి క్షేత్రస్థాయిలో పలు పల్లె సీమలు గులక మన్ను క్వారీలతో విధ్వసంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో ఆ గ్రామాలకు వచ్చే ఎన్నికల్లో ఎలా వెళ్ళాలి అనే విషయంపై వైకాపా నేతలు ఆత్మశోధనలో పడ్డారు. పల్లె వాతావరణం పూర్తిగా కకావికలంగా మారింది. అర్ధరోజుకో లేక ఆరుగంటలకు ఒక దఫా ఎర్రబస్సులు కనిపించేవి ఈక్వారీల వల్ల రహదారులు పూర్తిగా ధ్వసమయ్యాయి. ఈ పరిస్థితి ఎక్కువుగా సత్యవేడు నియోజకవర్గంలో నెలకొంది. సత్యవేడు మండలంలోని జడేరి, కన్నావరం, రాజగుంట గ్రామాల్లో గులకమన్ను క్వారీలు జోరుగా సాగుతున్నాయి. వారికి వీరికి అంటూ అంతోఇంతో కొంతచ్చి యధేచ్ఛగా గులకమన్ను దోపిడి సాగుతోంది. పై గ్రామాల్లోని రహదారులు పూర్తిగా చిద్రమయ్యాయి. ఆరోడ్లమీద జనం నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి ఏర్పడింది. తారురోడ్లు పూర్తిగా నేడు మట్టిరోడ్లుగా మారిపోయి జనాన్ని ఇబ్బందులు పెడుతున్నాయి. ఆయా గ్రామాల్లోని ఇళ్ళు పూర్తిగా దుమ్ము దూళితో నిండిపోయింది. పోటీలు పడినేతలు నేడు టిప్పర్ లారీలలో వందలకొద్ది టన్నుల్లో తమిళనాడుకు తరలించి లక్షలాది రూపాయలు జోబుల్లో వేసుకుంటున్నారు. ఇంకా పివి పురం పంచాయితీలోని చమర్తికండ్రిగ, ఓబుల్‌రాజుకండ్రిగ గ్రామాల్లో కంకర మాఫియా జోరుగా సాగుతోంది. ఒక బిల్లు మూడు లారీల్లో కంకర ను తరలించి సొమ్ము గడిస్తున్నారు. గత మూడేళ్ళ కాలంలో ఈ క్వారీల నిర్వాహణ, ప్రజల సమస్యలు, రికార్డులను పరిశీలించిన దాఖలాలు లేవు.

సత్యవేడు తమిళనాడుకు సరిహద్దు కావడమే సమస్యగా తయారైంది. ఎక్కడో ఉండే మంత్రి పేరులో పదే పదే జపం చేస్తూ ఈ క్వారీల నిర్వాహణ జరుగుతోంది. సత్యవేడులో క్వారీల లారీల తాకిడివల్ల ప్రధానరోడ్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. పోలీసులు అన్నితామై కంకర క్వారీల లారీలకు పచ్చజెండా ఊపడం ఎక్కడాలేని అంశంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. పైగ్రామాల్లో గడప గడప కార్యక్రమాలను అధికారపార్టీవారు కొన్ని ఏర్పాట్లుతో సవ్యంగా చేసుకున్నప్పటికీ వచ్చే ఎన్నికల్లో ఈగ్రామాల్లో వైకాపా పరిస్థితి ఏమిటన్నది అనే అంశంపై పలువురు చర్చించుకుంటున్నారు. ఇక్కడ తమకే ఎక్కువ మెజార్టీ క్వారీ ప్రభావం వల్ల ఎక్కువుగా ఉంటుందని తెలుగుదేశం నాయకులు భీమా గా చర్చించుకోవడం కీలకఅంశం గా మారింది.

## ప్రజా సేవకే జీవితం అంకితం

### - కమ్యూనిటీ బోర్డు డెవలప్‌మెంట్ చైర్మన్ రాంకుమార్‌రెడ్డి



వెంకటగిరి 01: జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న రాంకుమార్‌రెడ్డి

వెంకటగిరి, జనవరి 8, ప్రభాతవార్త:

ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర కమిటీ బోర్డు డెవలప్‌మెంట్ చైర్మన్ రాంకుమార్‌రెడ్డి తెలిపారు. రాంకుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేశారు. నేదురుమల్లి కుటుంబం అభిమానంతో అందరూ వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారని, అందరికీ కృతజ్ఞుతుడనై ఉంటానని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని వివరించారు. వెంకటగిరి నియోజకవర్గం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తానని చెప్పారు. 2024 సంవత్సరంలో సీఎం జగన్మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, జయంపు సొసైటీ అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి, వైసీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, నాయకులు ప్రసాద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బ్రహ్మయ్య, దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా జిలెటిన్‌స్టిక్కులు.. డిటోనేటర్లు స్వాధీనం



గుడుపల్లె, జనవరి 8 ప్రభాతవార్త

అక్రమంగా జిలెటిన్‌స్టికు ్లు, డిటోనేటర్లను తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి కారుతో సహా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సి.ఐ. రియాజ్ అహ్మద్ తెలిపారు. ఆదివారం గుడుపల్లెలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాకు చెందిన అబ్దుల్ లతీఫ్ అనే వ్యక్తి కుప్పం ప్రాంతంలో గతకొంతకాలంగా అనుమతులు లేకుండా క్వారీలకు పేలుడు పదార్థాలు విక్రయించేవాడన్నారు. ఈ నేపథ్యంలో తాను, తన సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో సుమారు 75కిలోల జిలెటిన్ స్టిక్కులు, 300డిటోనేటర్లు పట్టుబడ్డాయన్నారు. వీటిని స్వాధీనం చేసుకుని అబ్దుల్ లతీఫ్‌ను అరెస్ట్ చేశామన్నారు. కార్యక్రమంలో ఎఎస్సై మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్ముకున్న మేఘాలు - అన్నదాతల్లో గుబులు





దొరవారిసత్రం మండలంలో కమ్ముకున్న మేఘాలు, కోతకొచ్చిన పంట

దొరవారిసత్రం, జనవరి 8 ప్రభాతవార్త

ఒక్కసారిగా మేఘాలు కమ్మేయడంతో అన్నదాతలు ఒక్కసారిగా గుండెల్లో గుబులు రేగుతోంది. వరిపంట చేతికందే సమయంలో గత మూడురోజుల నుంచి ఆకాశంలో మార్పులు చోటుచేసుకోవడంతో రైతులు ఆకాశం వైపు చూసి దిగాలు పడుతున్నారు. దొరవారిసత్రం మండల పరిధిలోని సుమారు 5,320 హెక్టార్లు వరిపంట వేసుకున్నారు. ఆ పంట కోత దశలో ఉంది. ప్రస్తుతం వర్షం కురిస్తే అన్నదాతలు నష్టాల్లో కూరుకుపోతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు ఉద్యాన పంటల రైతులు కూడా ఇప్పటికే చాలావరకు నష్టపోయారు. మళ్లీ వర్షం కురిస్తే మరింత నష్టాలు తప్పవని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

## వరసిద్దుని సన్నిధిలో హైకోర్టు జడ్జిలు

కాణిపాకం, జనవరి 8 ప్రభాతవార్త:



జమ్మూ-కాశ్మీర్ హైకోర్టు జడ్జి జస్టిస్ సందీప్ గందోత్రా కర్నాటక హైకోర్టు జడ్జి రిజిస్ట్రార్ పి.రఘులు ఆదివారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవర సిద్ది వినాయకస్వామివారిని దర్శిం చుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, సూపరెండెంట్ శ్రీనివాస్, అర్చ కులు ఆలయ మర్యాదలతో రాజగో పురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చీకటి జీవోలను రద్దు చేయాలని

### -నియంతృత్వ ధోరణి విడనాడి....ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయం చేయాలి

### -'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి



తిరుపతిరూరల్, జనవరి 08 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రతిపార్టీలను అణచివేసే చీకటి జీవోలను రద్దు చేయాలని తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఏ.ఈశ్వరరెడ్డి డిమాండ్ చేసారు. ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రంలో సభలు, సమావేశాలు నిర్వహించకుండా అడ్డుకునే జీవోలను వెంటనే నిలపివేయాలన్నారు. 'ఇదేమి ఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఆదివారం దుర్గసముద్రం గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్నా ప్రజా వ్యతిరేఖ విధానాలపై ప్రజలు పెదవి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సుపరిపాలన తిరిగి రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్రిష్ణమూర్తిరెడ్డి, మునిశేఖర్, ప్రహ్లదరెడ్డి, వెంకటమునిరెడ్డి, గోఫి, చంద్రశేఖర్, కెఎన్.బాబు, వెంకటేష్, రమణారెడ్డి, మునిరత్నం, ధర్మయ్య, రవిప్రకాష్, బాబురాయల్, శంకర్, చెందన్‌రెడ్డి, మొగిలయ్య, నాగరాజు, గంగయ్య, మురగయ్య, పంచాయతీ, మండల నాయకులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఆర్‌టిఐ కమిషనర్

శ్రీకాళహస్తి, జనవరి 8 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఆర్‌టిఐ కమిషనర్ కట్ట జనార్ధన్‌రావు కుటుంబసభ్యులతో హాజరయ్యారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్‌మేరకుస్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలనుఅందించారు.ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సురేష్‌రెడ్డి పర్యవేక్షించారు.స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను ఎఇఓ సతీష్‌మాలిక్ అందించారు.




## డయల్ యువర్ కమిషనర్, స్పందన

### కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్ , జనవరి 8,ప్రభాతవార్త

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం 9వ తేది ఉదయం 10 నుండి 11 వరకు డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం, 11 నుండి 12 గంటల వరకు నేరుగా అర్జీలు, పిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. 0877-2227208 నంబర్‌కి కాల్ చేసి తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చు అని నేరుగా వచ్చి అర్జీలు, ఫిర్యాదులు ఇవ్వవచ్చున్నారు.

## గంగమ్మను దర్శించుకున్న ప్రతాప్‌స్వామి



తిరుపతి,జనవరి 8ప్రభాతవార్త:

తాతయ్యగుంట గంగమ్మను ఆదివారం ఉదయం ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్‌స్వామి దర్శించుకున్నారు. ఆయనతో బాటు శ్రీశైలం ఆలయ ఇఒ లవన్న గంగమ్మను దర్శించుకుని ఆలయ చైర్మన్ గోపీయాదవ్, ఇఒ ఎం.మునికృష్ణయ్య నుంచి తీర్థప్రసాదాలు అందుకున్నారు, ఆలయంకు విచ్చేసిన ప్రతాప్‌స్వామిని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, అక్కినపల్లి మునికృష్ణయ్యయాదవ్, సుబ్రమణ్యంయాదవ్ తదితరులు ఉన్నారు,

## శ్రీవారి ఆశీస్సులుండాలి

### :డాక్టర్ శ్రీహరిరావుకు సన్మానం

తి ర ు ప తి , జ న వ రి 8ప్రభాతవార్త:



కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవారి ఆశీస్సులతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ నాయకులు ఆకాంక్షించారు. రేడియాలజిస్ట్ వైద్యుడు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సాయంత్రం రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, అక్కినపల్లి మునికృష్ణయ్యయాదవ్, సుబ్రమణ్యంరెడ్డి, రవిప్రసాద్ తదితరులు డాక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో సన్మానించారు.

## ముక్కంటీశుని సేవలో హైకోర్టు రిజిస్టర్



శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త

ముల్లోకాల్ని ఏలే ముక్కంటీ శుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాల యంలో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు రిజిస్టర్ మరియు విజిలెన్స్ సునీత కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు.వారికి ఎఇఓ సతీష్‌మాలిక్ దక్షిణ గోపురం వద్ద వేదపం డితు లతో స్వాగతం పలి కారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను ఎఇఓ అందించారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సురేష్‌రెడ్డి, హరియాదవ్ పర్యవేక్షించారు.

## నగరి నుంచి బయలుదేరిన వైకుంఠ ద్వార దర్శన బస్సు



భక్తులు బయలుదేరిన బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

నగరి, జనవరి 8 ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో కాకవేడు ఆది ఆంధ్రవాడలో టీటీడీ వారి సమరసత సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మాతమ్మ ఆలయ నిర్మాణం జరుగుతున్న విషయం విదితమే. ఈ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక గోవింద భక్తులను ఆదివారం ఉచితంగా తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి తీసుకెళ్లారు. భక్తులు బయలుదేరిన ఈ బస్సులను మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి జెండా ఊపి ముందుకు నడిపారు. గోవిందనామస్మరణ చేస్తూ స్థానిక భక్తులు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ పార్టీ నాయకులు మునికృష్ణారెడ్డి, గోవింద భక్తులు పాల్గొన్నారు.

## ముతాలం గ్రామ రోడ్డుకు మరమ్మతులు

వెదురుకుప్పం,జనవరి 8 ప్రభాతవార్త:

మండలంలోని ముతాలం గ్రామస్తుల కోరిక మేరకు కురివికుప్పం గ్రామం నుండి ముతాలం గ్రామం వరకు ఉన్నటువంటి రోడ్డుకు వెదురుకుప్పం ఎంపిపి బండి నాగహేమసుందర్‌రెడ్డి మరమ్మత్తులు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వర్షాలకు కురివికుప్పం-ముతాలం గ్రామాలను కలిపే రోడ్డు పూర్తిగా దెబ్బతిందన్నారు.ఈ విషయం గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడంతో సంక్రాంతి,మహాశివరాత్రి పండుగలను పురస్కరించుకుని రోడ్డుపై గ్రావెల్ తోలి మరమ్మత్తులు చేస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు బాబురెడ్డి,చిన్నబ్బరెడ్డి, రవీందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని రెడ్ల సంక్షేమం కోసం కృషి చేస్తా

## -ఏపి రెడ్డి సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట శివారెడ్డి

ఆంధ్రప్రదేశ్‌లోని రెడ్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయిన అన్నమయ్య జిల్లాకు చెందిన కసిరెడ్డి వెంకట శివారెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం స్థానిక కరకంబాడి రోడ్డులోని రెడ్డిభవన్ నందు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశం సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఇందులో రాష్ట్ర అధ్యక్షుడిగా కసిరెడ్డి వెంకట శివారెడ్డి,కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి,కోశాధికారిగా ఎం.సురేంద్రారెడ్డి,ఉపాధ్యక్షులుగా సాంబశివారెడ్డి,సుబ్రహ్మణ్యంరెడ్డి,అధికార ప్రతినిధిగా బాల్‌రెడ్డి,సహాయ కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి,శశికాంత్‌రెడ్డి,శ్రీనివాసరెడ్డి,ప్రసాదరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి,నరేష్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ రెడ్ల సంక్షేమం కోసం అందరినీ కలుపుకుని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ప్రజాకవి మహాయోగి వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.రెడ్డి కార్పొరేషన్ ద్వారా రెడ్డి నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు ఇచ్చేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని,రెడ్డి భవనాల నిర్మాణానికి భూములు కేటాయించాలని,స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి,విశ్వకవి వేమన విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి అధ్యక్షుడు తిరుమలరెడ్డి,రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణారెడ్డి,నారద వరదారెడ్డి,మహేందర్‌రెడ్డి,నాగభూషణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.